హిందూ సంస్కృతిని కూల్చేద్దాం
ప్రత్యామ్నాయ సంస్కృతిని రూపొందిద్దాం

# దళిత సంస్కృతి

నిర్మాణసూత్రాలు-కార్యక్రమం



ఈ ప్రణాళికను ఆం.ప్ర. దళిత మహాసభ కార్య
వర్గం **1992** సెప్టెంబర్ **11**న అంగీకరించినది.

**లోకాయత ప్రచురణలు : 46**

దళిత సంస్కృతి

రచయిత – కత్తి పద్మారావు
ప్రతులు : 1000
1996, అక్టోబర్

వెల : 2–00 రూపాయలు.

ప్రతులకు :

కత్తి స్వర్ణకుమారి
లుంబినీవనం,
అంబేడ్కర్ కాలనీ,
పొన్నూరు - 522 124

ఈక్రింది వారి వద్దకూడా కాపీలు లభిస్తాయి.

నవోదయ బుక్ హౌస్, సహచర బుక్ మర్క్, హైదరబాద్
విశాలాంధ్ర బుక్ హౌస్, అని బ్రాంచీలు.
మైత్రీబుక్‌హౌస్, ప్రగతిబుక్‌హౌస్, పల్లవిబుక్‌స్టాల్ విజయవాడ
నవోదయ గుంటూరు, మణిబుక్ స్టాల్ నెల్లూరు.
విజ్ఞాన బుక్ స్టాల్ ఒంగోలు.
సింధూ బుక్ స్టాల్ కర్నూలు.

PRINTED AT
SRUJANA PRINTERS Phone: 08643-42840.
Lumbinivanam, Ponnur. 522 124

సంస్కృతి అంటే జీవన విధానం. జీవన విధానం ఒక దేశంలో సామాజిక చారిత్రిక పరిణామాల నుండి రూపొందుతుంది. ప్రాచీనంగా భారతదేశ సంస్కృతి మాతృస్వామికమైనది. సమత్వం పునాదిగా కలిగింది.

ఆర్యులు భారతదేశానికి వచ్చి హిందూరాజ్యాలు ఏర్పాటు చేసుకున్న తర్వాత, వారు ప్రాచీన భారతీయుల సంస్కృతిని ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. కులతత్వాన్ని పితృస్వామిక సంస్కృతిని, అర్థిక రాజకీయ నియంతృత్వాన్ని వారు అమలు చేశారు. ప్రాచీన భారతీయ జాతులన్నింటిని అణచివేశారు. భారతీయ సమాజంలో వారి హిందూ సంస్కృతిని బాగా ప్రచార చేసి, హిందూ జీవన విధానాన్ని బలవంతంగా కార్యాచరణలో పెట్టారు,

సుమారు నాలుగువేల సంవత్సరాలు ప్రధాన పాలక వర్గంగా హిందూ రాచరిక వ్యవస్థ అమలులో వుంది. ఈ హిందూ రాజ్యాన్ని వ్యతిరేకంగా ఈనాడు దళిత, వెనుకబడిన మైనారిటీ వర్గాలు చుపుతున్న పోరాటం విజయవంతం కావాలంటే ప్రత్యామ్నాయంగా కుల రహితమైన, మాతృస్వామికమైన, వర్గ రహితమైన సంస్కృతిని నిర్మించుకోవాలి.

ఈనాడు దళిత, వెనుకబడిన, మైనారిటీ ప్రజల్లో ఎక్కువ మంది హిందూ సంస్కృతి పట్టులో వున్నారు. ఈ హిందూ సంస్కృతి వారిలో కులతత్వాన్ని పరివ్యాప్తి చేయడం వలన వారు ఐక్యం కాలేక పోతున్నారు. కులం గోడలు కూల్చే కార్య

ణ పథకం రూపొందించాలి. అలాగే కళలు, విద్య, ఆర్థిక
జకీయ జీవన విధానాలలో సమూలమైన మార్పు రావాలి. ఈ
ర్పుకోసం భారతదేశంలో మహోజ్వలమైన ఉద్యమాలు నడ
యి. మొదట నడచిన చార్వాక ఉద్యమం ప్రత్యామ్నాయ
త్వశాస్త్రాన్ని ఉద్బోధించింది. వారి భౌతిక దృక్పథాన్ని
నం ఆచరణలోకి తీసుకురావాలి. తర్వాత పేర్కొన దగిన
ద్ధం కులతత్వ రహితమైన సంఘనిర్మాణాన్ని ఉద్బోధించింది.
ఈ తరువాత భారతదేశంలో ముందుకువచ్చిన సాంస్కృతిక పున
రుజ్జీవనోద్యమ కారులు, సంస్కర్తలు భక్తులు మానవతా
వాదాన్ని ప్రబోధించారు. వారిలో కబీరు, చక్రధర్, తుకారాం
వంటివారు ప్రసిద్ధులు. ఆ తరువాత మహాత్మఫూలే, డా॥ బి. ఆర్.
అంబేడ్కర్, పెరియార్, ఇ. వి. రామస్వామి నాయకర్ సామా
జిక విప్లవాన్ని ప్రబోధించారు.

ఈ నాలుగువేల సంవత్సరాలలో ఎందరో హిందూ సంస్కృతికి
వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ సంస్కృతిని ఉద్బోధించారు.
ప్రాచీన కాలంలో చార్వాకులతో పాటు సాంఖ్యులు భౌతిక దర్శ
నాన్ని ప్రబోధించారు. కేరళలో నారాయణగురు గొప్ప సంస్క
రణలు రూపొందించారు. శిక్కు మతగురువు గురునానక్ కూడా
మానవతా వాదాన్ని ప్రబోధించారు. ఇస్లాం, క్రైస్తవ బోధ
నల్లో కూడా మానవతా వాదం వుంది. అయితే హిందూ మతంలో
వుండే కులవాదం వారందరిని మింగివేసింది. అన్ని మత సం
స్కృతుల్లోకి కులాన్ని, పితృస్వామ్యాన్ని చొప్పించింది.
అందుకే మైనారిటీ వర్గాలవారు కూడా ఈ ప్రత్యామ్నాయ సం
స్కృతిని అర్థం చేసుకొని ఆచరించాలి.



హిందూ సంస్కృతి వ్యక్తి నుండి, గృహం నుండి గ్రామంనుండి దేశందాకా దాని సంస్కృతి కట్టడాన్ని నిర్మించుకుంటూ వచ్చింది. మనం అక్కడ నుండే మన పునర్నిర్మాణం ప్రారంభించాలి. అందుకే ఎనిమిది భాగాలుగా ఈపునర్నిర్మాణం సూత్రాలు రూపొందిస్తున్నాం. వాటిని తరువాత మనం మన చర్చల నుండి, అనుభవాల నుండి విస్తృత పరచుకోవచ్చును.

## మొదటి సూత్రం : కుల నిర్మూలన

హిందూ సంస్కృతి సారమంతా ప్రధానంగా కులంలోకి సమీకృతమైనది. కులం పునాదులు కూలినట్లయితే హిందూ సంస్కృతి కూలినట్లే అవుతుంది. ఈ కులం వేరు నరికితే హిందూ విషవృక్షం కుప్పకూలి పోతుంది. అందువలన మనం కుల నిర్మూలనకు కృషి చేయాలి. కులం ప్రధానంగా వివాహంతోనే ముడి పడివుంది. వివాహాన్ని మన హిందూ సాంప్రదాయక కులతత్వం నుండి వేరు చేయగలిగినట్లయితే కులమూలం దెబ్బతింటుంది. ఆచరణలో కులభావం రానురాను బలహీనపడి చివరకది శిథిల మౌతుంది. రెండు తరాల కుల వ్యతిరేక, కులాంతర వివాహాలు జరపడం వలన కులం పూర్తిగా ధ్వంసమవుతుంది. దాని పునాదియైన హిందూ సంస్కృతిలో పెద్ద మార్పు రాక తప్పదు.

ఆచరణ సూత్రాలు ;

1. కులం పెళ్ళిని నిషేధించాలి. కులాంతర వివాహాన్ని తప్పక ఆచరించాలి. మన పిల్లలకు తప్పక కులాంతర వివాహాలు చేయాలి.

2. కుల నిర్మూలనా వివాహ వేదికలు నిర్మించాలి. ప్రతి ఊరులో తప్పక కుల నిర్మూలనా వివాహ వేదికలు నిర్మించడం ద్వారా కులాంతర వివాహాలు వేలాదిగా చేయగలగండి.

3. పేరు చివర కులం గుర్తుండే శర్మ, శాస్త్రి, చౌదరి, గౌడ్, నాయుడు, రెడ్డి రాజు, యాదవ వంటి వాటినన్నిటిని నిషేధించండి.

4. గ్రామాల్లో సంవత్సరానికి ఒకేరోజు వివాహ మేళాలు నిర్వహించి ఒకేరోజు సామూహికంగా కులరహితంగా వివాహాలు నిర్వహించి సంఘ తత్వాన్ని అమలు జరపండి.

5. వరకట్న దురాచారాన్ని పూర్తిగా మానివేసి స్త్రీ పురుషులకు సమాన ప్రతిపత్తి, సమాన గౌరవం ఇవ్వడం ద్వారా అన్ని కులాల స్త్రీలు, అన్ని కులాల పురుషులను పెండ్లి చేసుకోవడానికి అర్హులుగా చాటి చెప్పండి.

6. అగ్రవర్ణ స్త్రీలను క్రిందికులాల పురుషులు పెండ్లిచేసుకుంటున్నట్లె, క్రింది కులాల స్త్రీలను అగ్రకుల పురుషులు చేసుకోవటాన్ని కూడా సమాన నిష్పత్తిలో అమలు జరపండి.

7. స్వకుల వివాహ వేదికలు రద్దు చేయండి.

8. విద్య, నూతన ఉపాధి మార్గాల ద్వారా స్వకుల వృత్తులను వదిలి వేయండి. కుల వృత్తులను బహిష్కరించి సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లోకి చొచ్చుకురండి.

9. కులాన్ని ప్రబోధిస్తున్న హిందూ సంస్కృతిని విడనాడండి. మానవ సంస్కృతిని పునరుజ్జీవింప చేయండి,



## 2 వ. సూ॥ హిందూ కుటుంబ సంస్కృతి నిర్మూలన సమతా సంస్కృతి నిర్మాణం

1. మన పిల్లలకు హిందూ సంస్కృతిని ప్రతిబింబించే పేరులు పెట్టవద్దు. రామ, కృష్ణ. ఆంజనేయ, వెంకటేశ్వర వంటి పేర్లు పెట్టడం ద్వారా హిందువుడిగా గుర్తించవద్దు. హిందూ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడిన చార్వాకుల పేరులు మరియు ప్రకృతికి సంబంధించిన పేరులే పెట్టుకొనండి. ఉదాహరణకు కొన్ని పేర్లు ఇస్తున్నాము.

1. చార్వాక 2. లోకాయత్ 3. కపిలుడు 4. సిద్ధార 5. సుజాత 6. రాహుల్ 7. బుద్ధ 8. అకులన్ 9. అపర్ణ 19. అనార్య 11. ప్రాకృత్ 12. అన్వేషి 13. విజ్ఞాన్ 14. విద్య 15. వెలుగు 16. వెన్నెల 17. శ్రామిక 18; ఉజ్వల,

2. హిందూ సంస్కృతిని గుర్తుగా వుండే అన్ని గుర్తులను ఇంటిలో తొలగించాలి, నూత్న సంస్కృతిని ఆవిష్కరించాలి కుటుంబంలో ఈ క్రింది సూత్రాలను పాటించండి,

1) హిందూ దేవుళ్ళ ఫోటోలు తీసివేయండి,

2) డా॥ బి. ఆర్, అంబేడ్కర్, మహాత్మాపూలే, పెరియార్ ఫోటోలను ఆవిష్కరించండి.

3, ఇంటికి ప్రసిద్ధులైన మన నాయకుల పేర్లుగాని, సమతా భావాన్ని సూచించే పేరులుగాని పెట్టండి.

2. కుల నిర్మూలనా వివాహ వేదికలు నిర్మించాలి. ప్రతి
తప్పక కుల నిర్మూలనా వివాహ వేదికలు నిర్మించడం
కులాంతర వివాహాలు వేలాదిగా చేయగలగండి.

3. పేరు చివర కులం గుర్తుండే శర్మ, శాస్త్రి, చౌదరి,
నాయుడు, రెడ్డి రాజు, యాదవ వంటి వాటినన్నిటిని
ించండి.

4. గ్రామాల్లో సంవత్సరానికి ఒకేరోజు వివాహ మేళాలు
హించి ఒకేరోజు సామూహికంగా కులరహితంగా వివాహాలు
హించి సంఘ తత్వాన్ని అమలు జరపండి.

5. వరకట్న దురాచారాన్ని పూర్తిగా మానివేసి స్త్రీ
షులకు సమాన ప్రతిపత్తి, సమాన గౌరవం ఇవ్వడం ద్వారా
కులాల స్త్రీలు, అన్ని కులాల పురుషులను పెండ్లి చేసుకోవ
కి అర్హులుగా చాటి చెప్పండి.

6. అగ్రవర్ణ స్త్రీలను క్రిందికులాల పురుషులు పెండ్లిచేసు
ున్నట్లె, క్రింది కులాల స్త్రీలను అగ్రకుల పురుషులు చేసు
టాన్ని కూడా సమాన నిష్పత్తిలో అమలు జరపండి.

7. స్వకుల వివాహ వేదికలు రద్దు చేయండి.

8. విద్య, నూతన ఉపాధి మార్గాల ద్వారా స్వకుల
త్తులను వదిలి వేయండి. కుల వృత్తులను బహిష్కరించి
ంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లోకి చొచ్చుకురండి.

9. కులాన్ని ప్రబోధిస్తున్న హిందూ సంస్కృతిని విడ
డండి. మానవ సంస్కృతిని పునరుజ్జీవింప చేయండి,



## 2 వ. సూ॥ హిందూ కుటుంబ సంస్కృతి నిర్మూలన సమతా సంస్కృతి నిర్మాణం

1. మన పిల్లలకు హిందూ సంస్కృతిని ప్రతిబింబించే పేరులు పెట్టవద్దు. రామ, కృష్ణ. ఆంజనేయ, వెంకటేశ్వర వంటి పేర్లు పెట్టడం ద్వారా హిందువుడిగా గుర్తించవద్దు. హిందూ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడిన చార్వాకుల పేరులు మరియు ప్రకృతికి సంబంధించిన పేరులే పెట్టుకొనండి. ఉదాహరణకు కొన్ని పేర్లు ఇస్తున్నాము.

1. చార్వాక 2. లోకాయత్ 3. కపిలుడు 4. సిద్ధార్థ
5. సుజాత 6. రాహుల్ 7. బుద్ధు 8. అకులన్ 9. అపర్ణ
19. అనార్య 11. ప్రాకృత్ 12. అన్వేషి 13. విజ్ఞాన్ 14. విద్య
15. వెలుగు 16. వెన్నెల 17. శ్రామిక 18; ఉజ్వల,

2. హిందూ సంస్కృతిని గుర్తుగా వుండే అన్ని గుర్తులను ఇంటిలో తొలగించాలి, నూత్న సంస్కృతిని ఆవిష్కరించాలి కుటుంబంలో ఈ క్రింది సూత్రాలను పాటించండి.

1) హిందూ దేవుళ్ళ ఫొటోలు తీసివేయండి,

2) డా॥ బి. ఆర్. అంబేడ్కర్, మహాత్మాపూలే, పెరియార్ ఫొటోలను ఆవిష్కరించండి.

3. ఇంటికి ప్రసిద్ధులైన మన నాయకుల పేర్లుగాని, సమతా భావాన్ని సూచించే పేరులుగాని పెట్టండి.

హిందూ సంస్కృతికి ప్రత్యామ్నాయం దళిత సంస్కృతే. దళిత ఉద్యమంపైనే ప్రధానంగా ఈదళిత సంస్కృతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళవలసిన బాధ్యతవుంది. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ కార్యకర్తలముందు ప్రవేశ పెట్టబడుతున్న ఈ 'దళిత సంస్కృతి నిర్మాణ సూత్రాలు -కార్యక్రమము ముసాయిదాను' ప్రధాన కార్యదర్శి కత్తిపద్మారావుగారు రూపొందించారు. 1992 సంవత్సరంలో చిత్తూరు, చీరాల, గుంతకల్లులో జరిగిన అధ్యయన తరగతులలో కార్యకర్తలనుండి వచ్చిన అభిప్రాయాలను ఇందులో క్రోడీకరించటం జరిగింది. దళిత మహాసభ రిసెర్చ్ వింగ్ మద్రాసు శాఖవారు యీ ముసాయిదా రూపకల్పనలో పాలుపంచుకున్నారు.

ఈ దళిత సంస్కృతి నిర్మాణ సూత్రాలు కార్యక్రమం ముసాయిదాను అన్ని జిల్లా సంఘాలు సమగ్రంగా చర్చించి సూచనలు సమీకరించండి. రాష్ట్ర సర్వ సభ్య సమావేశంలో దీనికి తుది రూపం వస్తుంది. ఇతర ప్రజా సంఘాలు కూడా సూచనలు అందజేయగలరని ఆశిస్తున్నాము.

సూచనలకు —
**కత్తి పద్మారావు**
లుంబినీ వనం
అంబేడ్కర్ కాలనీ
పొన్నూరు-522 124
గుంటూరు జిల్లా

వెల.2.00

హిందూ సంస్కృతిని కూల్చేద్దాం
ప్రత్యామ్నాయ సంస్కృతిని రూపొందిద్దాం

# దళిత సంస్కృతి

## నిర్మాణసూత్రాలు-కార్యక్రమం



ఈ ప్రణాళికను ఆం.ప్ర. దళిత మహాసభ కార్యవర్గం **1992** సెప్టెంబర్ **11**న అంగీకరించినది.

**లోకాయత ప్రచురణలు : 46**

దళిత సంస్కృతి

రచయిత - కత్తి పద్మారావు
ప్రతులు : 1000
1996, అక్టోబర్

వెల : 2-00 రూపాయలు.

ప్రతులకు :

కత్తి స్వర్ణకుమారి
లుంబినీవనం,
అంబేడ్కర్ కాలనీ,
పొన్నూరు - 522 124

ఈ క్రింది వారి వద్దకూడా కాపీలు లభిస్తాయి.

నవోదయ బుక్ హౌస్, సహచర బుక్ మర్క్, హైదరబాద్
విశాలాంధ్ర బుక్ హౌస్, అని బ్రాంచీలు.
మైత్రీబుక్‌హౌస్, ప్రగతిబుక్‌హౌస్, పల్లవిబుక్‌స్టాల్ విజయవాడ
నవోదయ గుంటూరు, మణిబుక్ స్టాల్ నెల్లూరు.
విజ్ఞాన బుక్ స్టాల్ ఒంగోలు.
సింధూ బుక్ స్టాల్ కర్నూలు.

PRINTED AT
SRUJANA PRINTERS Phone: 08643-42840.
Lumbinivanam, Ponnur. 522 124

సంస్కృతి అంటే జీవన విధానం. జీవన విధానం ఒక దేశంలోని సామాజిక చారిత్రిక పరిణామాల నుండి రూపొందుతుంది. ప్రాచీనంగా భారతదేశ సంస్కృతి మాతృస్వామికమైనది. సమత్వం పునాదిగా కలిగింది.

ఆర్యులు భారతదేశానికి వచ్చి హిందూరాజ్యాలు ఏర్పాటు చేసుకున్న తర్వాత, వారు ప్రాచీన భారతీయుల సంస్కృతిని ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. కులతత్వాన్ని, పితృస్వామిక సంస్కృతిని, ఆర్థిక రాజకీయ నియంతృత్వాన్ని వారు అమలు జరిపారు. ప్రాచీన భారతీయ జాతులన్నింటిని అణచివేశారు. భారతీయ సమాజంలో వారి హిందూ సంస్కృతిని బాగా ప్రచారం చేసి, హిందూ జీవన విధానాన్ని బలవంతంగా కార్యాచరణలో పెట్టారు,

సుమారు నాలుగువేల సంవత్సరాలు ప్రధాన పాలక వర్గంగా హిందూ రాచరిక వ్యవస్థ అమలులో వుంది. ఈ హిందూ రాజ్యానికి వ్యతిరేకంగా ఈనాడు దళిత, వెనుకబడిన మైనారిటీ వర్గాలు జరుపుతున్న పోరాటం విజయవంతం కావాలంటే ప్రత్యామ్నాయంగా కుల రహితమైన, మాతృస్వామికమైన, వర్గ రహితమైన సంస్కృతిని నిర్మించుకోవాలి.

ఈనాడు దళిత, వెనుకబడిన, మైనారిటీ ప్రజల్లో ఎక్కువమంది హిందూ సంస్కృతి పట్టులో వున్నారు. ఈ హిందూ సంస్కృతి వారిలో కులతత్వాన్ని పరివ్యాప్తి చేయడం వలన వారు ఐక్యం కాలేక పోతున్నారు. కులం గోడలు కూల్చే కార్యా

చరణ పథకం రూపొందించాలి. అలాగే కళలు, విద్య, ఆర్థిక రాజకీయ జీవన విధానాలలో సమూలమైన మార్పు రావాలి. ఈ మార్పు కోసం భారతదేశంలో మహోజ్వలమైన ఉద్యమాలు నడచాయి. మొదట నడచిన చార్వాక ఉద్యమం ప్రత్యామ్నాయ తత్వశాస్త్రాన్ని ఉద్బోధించింది. వారి భౌతిక దృక్పథాన్ని మనం ఆచరణలోకి తీసుకురావాలి. తర్వాత పోర్కొన దగిన బౌద్ధం కులతత్వ రహితమైన సంఘనిర్మాణాన్ని ఉద్బోధించింది. ఈ తరువాత భారతదేశంలో ముందుకువచ్చిన సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమ కారులు, సంస్కర్తలు భక్తులు మానవతా వాదాన్ని ప్రబోధించారు. వారిలో కబీరు, చక్రధర్, తుకారాం వంటివారు ప్రసిద్ధులు. ఆ తరువాత మహాత్మపూలే, డా॥ బి. ఆర్. అంబేడ్కర్, పెరియార్, ఇ. వి. రామస్వామి నాయకర్ సామాజిక విప్లవాన్ని ప్రబోధించారు.

ఈ నాలుగువేల సంవత్సరాలలో ఎందరో హిందూ సంస్కృతికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ సంస్కృతిని ఉద్బోధించారు. ప్రాచీన కాలంలో చార్వాకులతో పాటు సాంఖ్యులు భౌతిక దర్శనాన్ని ప్రబోధించారు. కేరళలో నారాయణగురు గొప్ప సంస్కరణలు రూపొందించారు. శిక్కు మతగురువు గురునానక్ కూడా మానవతా వాదాన్ని ప్రబోధించారు. ఇస్లాం, క్రైస్తవ బోధనల్లో కూడా మానవతా వాదం వుంది. అయితే హిందూ మతంలో వుండే కులవాదం వారందరిని మింగివేసింది. అన్ని మత సంస్కృతుల్లోకి కులాన్ని, పితృస్వామ్యాన్ని చొప్పించింది. అందుకే మైనారిటీ వర్గాలవారు కూడా ఈ ప్రత్యామ్నాయ సంస్కృతిని అర్థం చేసుకొని ఆచరించాలి.



హిందూ సంస్కృతి వ్యక్తి నుండి, గృహం నుండి గ్రామంనుండి దేశందాకా దాని సంస్కృతి కట్టడాన్ని నిర్మించుకుంటూ వచ్చింది. మనం అక్కడ నుండే మన పునర్నిర్మాణం ప్రారంభించాలి. అందుకే ఎనిమిది భాగాలుగా ఈపునర్నిర్మాణం సూత్రాలు రూపొందిస్తున్నాం. వాటిని తరువాత మనం మన చర్చల నుండి, అనుభవాల నుండి విస్తృత పరచుకోవచ్చును.

## మొదటి సూత్రం : కుల నిర్మూలన

హిందూ సంస్కృతి సారమంతా ప్రధానంగా కులంలోకి సమీకృతమైనది. కులం పునాదులు కూలినట్లయితే హిందూ సంస్కృతి కూలినట్లే అవుతుంది. ఈ కులం వేరు నరికితే హిందూ విషవృక్షం కుప్పకూలి పోతుంది. అందువలన మనం కుల నిర్మూలనకు కృషి చేయాలి. కులం ప్రధానంగా వివాహంతోనే ముడిపడివుంది. వివాహాన్ని మన హిందూ సాంప్రదాయక కులతత్వం నుండి వేరు చేయగలిగినట్లయితే కులమూలం దెబ్బతింటుంది. ఆచరణలో కులభావం రానురాను బలహీనపడి చివరకది శిధిలమౌతుంది. రెండు తరాల కుల వ్యతిరేక, కులాంతర వివాహాలు జరపడం వలన కులం పూర్తిగా ధ్వంసమవుతుంది. దాని పునాదియైన హిందూ సంస్కృతిలో పెద్ద మార్పు రాక తప్పదు.

ఆచరణ సూత్రాలు ;

1. కులం పెళ్ళిని నిషేధించాలి. కులాంతర వివాహాన్ని తప్పక ఆచరించాలి. మన పిల్లలకు తప్పక కులాంతర వివాహాలు చేయాలి.

2. కుల నిర్మూలనా వివాహ వేదికలు నిర్మించాలి. ప్రతి ఊరులో తప్పక కుల నిర్మూలనా వివాహ వేదికలు నిర్మించడం ద్వారా కులాంతర వివాహాలు వేలాదిగా చేయగలగండి.

3. పేరు చివర కులం గుర్తుండే శర్మ, శాస్త్రి, చౌదరి, గౌడ్, నాయుడు, రెడ్డి రాజు, యాదవ వంటి వాటినన్నిటిని నిషేధించండి.

4. గ్రామాల్లో సంవత్సరానికి ఒకేరోజు వివాహ మేళాలు నిర్వహించి ఒకేరోజు సామూహికంగా కులరహితంగా వివాహాలు నిర్వహించి సంఘ తత్వాన్ని అమలు జరపండి.

5. వరకట్న దురాచారాన్ని పూర్తిగా మానివేసి స్త్రీ పురుషులకు సమాన ప్రతిపత్తి, సమాన గౌరవం ఇవ్వడం ద్వారా అన్ని కులాల స్త్రీలు, అన్ని కులాల పురుషులను పెండ్లి చేసుకోవడానికి అర్హులుగా చాటి చెప్పండి.

6. అగ్రవర్ణ స్త్రీలను క్రిందికులాల పురుషులు పెండ్లిచేసుకుంటున్నట్లె, క్రింది కులాల స్త్రీలను అగ్రకుల పురుషులు చేసుకోవటాన్ని కూడా సమాన నిష్పత్తిలో అమలు జరపండి.

7. స్వకుల వివాహ వేదికలు రద్దు చేయండి.

8. విద్య, నూతన ఉపాధి మార్గాల ద్వారా స్వకుల వృత్తులను వదిలి వేయండి. కుల వృత్తులను బహిష్కరించి సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లోకి చొచ్చుకురండి.

9. కులాన్ని ప్రబోధిస్తున్న హిందూ సంస్కృతిని విడనాడండి. మానవ సంస్కృతిని పునరుజ్జీవింప చేయండి.



## 2 వ. సూ॥ హిందూ కుటుంబ సంస్కృతి నిర్మూలన సమతా సంస్కృతి నిర్మాణం

1. మన పిల్లలకు హిందూ సంస్కృతిని ప్రతిబింబించే పేరులు పెట్టవద్దు. రామ, కృష్ణ. ఆంజనేయ, వెంకటేశ్వర వంటి పేర్లు పెట్టడం ద్వారా హిందువుడిగా గుర్తించవద్దు. హిందూ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడిన చార్వాకుల పేరులు మరియు ప్రకృతికి సంబంధించిన పేరులే పెట్టుకొనండి. ఉదాహరణకు కొన్ని పేర్లు ఇస్తున్నాము.

1. చార్వాక 2. లోకాయత్ 3. కపిలుడు 4. సిద్ధార్థ 5. సుజాత 6. రాహుల్ 7. బుద్ధ 8. అకులన్ 9. అపర్ణ 19. అనార్య 11. ప్రాకృత్ 12. అన్వేషి 13. విజ్ఞాన్ 14. విద్య 15. వెలుగు 16. వెన్నెల 17. శ్రామిక 18. ఉజ్వల,

2. హిందూ సంస్కృతిని గుర్తుగా వుండే అన్ని గుర్తులను ఇంటిలో తొలగించాలి, నూతన సంస్కృతిని ఆవిష్కరించాలి కుటుంబంలో ఈ క్రింది సూత్రాలను పాటించండి.

1) హిందూ దేవుళ్ళ ఫోటోలు తీసివేయండి.

2) డా॥ బి. ఆర్. అంబేడ్కర్, మహాత్మాపూలే, పెరియార్ ఫోటోలను ఆవిష్కరించండి.

3. ఇంటికి ప్రసిద్ధులైన మన నాయకుల పేర్లుగాని, సమతా భావాన్ని సూచించే పేరులుగాని పెట్టండి.

ఉదాహరణకు 1) సమతా నిలయం 2) అంబేడ్కర్ నిలయం 3) స్నేహ నిలయం 4) మహాత్మపూలే నిలయం 5) చార్వాక నిలయం 6) బౌద్ధ నిలయం 7) మానవతా నిలయం 8) కుల నిర్మూలనా నిలయం. ఇండ్లను మానవతా కేంద్రాలుగా మార్చాలి. దానిద్వారా మన కుటుంబం ఒక నూత్న సంస్కృతీ కేంద్రంగా మారుతుంది.

4. గృహ గ్రంథాలయాలను రూపొందించుకొండి.

మన ఇండ్లను పిల్లల మనస్సులను హిందూ సంస్కృతికి పెట్టుబడి దారీ సామ్రాజ్య వాదానికి దాసోహం చేసే వస్తు సామాగ్రితో నింపడం మానివేయండి. గృహాలలో మన చరిత్రను, సంస్కృతిని, సంఘాన్ని మార్చ గలిగిన మేధావుల పుస్తకములతో గ్రంథాలయాలను రూపొందించు కొనండి. ఈ గ్రంథాలయాలకు మంచి పేర్లు పెట్టుకొనండి.

5. హిందువుల పండుగలు ఆచరించడం పూర్తిగా మాని వేయండి. నూత్న సంస్కృతికి ఈ క్రింది పండగలను ఆచరించండి.

1) కొత్త సంవత్సరం - జనవరి 1
2) మథర్స్ డే - జనవరి 15
3) అంతర్జాతీయ మహిళా దినోత్సవం - మార్చి 8
4) డా॥ బి. ఆర్. అంబేడ్కర్ జయంతి - ఏప్రియల్ 14
5) కారల్‌మార్క్స్ జన్మదినం - మే 5



6) దళితుల ఐక్యతా దినం - జులై 17
(కారంచేడు మృత వీరుల స్మరంతి)
7) దళితుల పోరాట దినం - అగస్టు 6
(చుండూరు మృత వీరుల స్మరంతి)
8) జాషువా జయంతి - సెప్టెంబర్ 28
9) అంతర్జాతీయ సమితి అవతరణ దినం - అక్టోబర్ 24
(UNO Day)
10) మహాత్మాపూలే వర్ధంతి - నవంబర్ 28
11) డా॥ బి. ఆర్. అంబేడ్కర్ వర్ధంతి - డిసెంబర్ 6

ప్రతి దళితుడు నియమంగా బ్లూషర్టు ధరించాలి. ఈ పండుగలను ఆచరించటం ద్వారా కుటుంబంలో నూత్న సంస్కృతి రూపొందించండి.

## మూడవ సూత్రము : గ్రామ సంస్కృతి పునర్నిర్మాణం

మన గ్రామ సంస్కృతిలో కులం ఒక ప్రధాన పాత్రలో వుంది. కులాల ప్రకారం పేటల నిర్మాణం, కుల సంస్కృతికి అణుగుణంగా హిందూ ఆచార కర్మ కాండ కొనసాగుతున్నాయి. కులం పేరుతో ఉన్న వీధుల, ఊరుల పేర్లను నిషేధించండి. చాకలిపేట మాలపల్లి, రెడ్డిపాలెం, బ్రాహ్మణకోడూరు, నాయుడుపేట, ఉప్పరపాలెం. కమ్మవారిపాలెం వంటి పేర్లు కులాన్ని స్థిరీకరిస్తాయి. ఈ తరహా పేర్లు విడనాడాలి. గ్రామంలో వుండే కళా రూపాలు మతపరమైన వాటిని ప్రోత్సహించకుండా ప్రజా కళా రూపాలను గ్రామంలో ముందుకు తీసుకురావాలి. అన్ని కులాల

వారు కలిసి ఆడే ఆటల ద్వారా సంఘ సంస్కరణ ఐక్యత సామాజిక మార్పుకు సంబంధించిన కళారూపాలను గ్రామ సంస్కృతితో ముందుకు రావాలి.

గ్రామాలు వ్యవసాయ సంస్కృతికి, శ్రమజీవులకు ఆనగాగా వున్నాయి. అయితే గ్రామాల్లో ఇంకా కులం, అస్పృశ్యతా నిరాక్షరాస్యత, అనారోగ్యం, పేదరికం, రాజ్యమేలుతున్నాయి. వాటన్నిటికి కారణమైన హిందూ సామాజిక వ్యవస్థ పునాదిని మనం కుల్చాలి. ఇది దీర్ఘకాలికమైన కార్యక్రమం. అయినా మనం నిస్సార పడకుండా ముందుకు సాగాలి. గ్రామ సంస్కృతిని మార్చడానికి ఈ క్రింది సూత్రాలను అమలు పరచాలి.

1. కులాల గుర్తు కలిగిన ఊర్ల పేర్లు మార్చాలి.

2, కుల పద్ధతిలో ఇండ్లుకట్టడం, కాలనీలు కట్టడం మానివేసి అన్ని కులాలకు సమతుల్యంగా ఉమ్మడి కాలనీలు నిర్మించాలి.

3. వీధులకు చార్వాకుల, బౌద్ధుల, అంబేడ్కర్, వేమనవంటి వారి పేర్లు పెట్టాలి.

4. గ్రామాలలో జరిగే వేడుకలు సమతకు గుర్తుగా ప్రజా కళా రూపాలను ప్రదర్శింపవేయాలి.

5. ప్రాచీన కళలైన డప్పు డాన్సులు, బృందగానాలు అన్ని జానపద నృత్యాలను ప్రదర్శింపజేసి సంఘ సంస్కృతిని ముందుకు తీసుకు పెళ్ళాలి.

6. గ్రామాల్లో డా॥ బి. ఆర్. అంబేడ్కర్, మహాత్మపూలే పెరియార్ విగ్రహాలను ప్రతిష్టించాలి.



7. గ్రామ గ్రంథాలయాలు రూపొందించుకోవాలి.

8. కమ్యూనిటీ హాళ్ళు నిర్మించి. గ్రామ సమస్యల మీద సమావేశాలు నిర్వహించాలి.

9. నిరక్షరాస్యతా నిర్మూలనకు కృషిచేసి గ్రామంలో ప్రజలందరికి శాస్త్రీయ విద్యను నేర్పాలి.

10. స్థూపాలు నిర్మించి ప్రత్యామ్నాయ సంస్కృతిని, సూత్రాలను మాతృభాషలో లిఖించాలి.

11. ఆరోగ్య కేంద్రాలునిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని బాగు పరచి, ప్రాథమిక వైద్యవిజ్ఞానాన్ని వారికి తెలియజేయాలి.

12. గ్రామం కేంద్రంగా కమిటీలు రూపొందించి ఈ కార్య క్రమంఅంతా దీర్ఘకాలికంగా అమలు జరిగేటట్లుచూడాలి.

## 4వ సూత్రం : ప్రజాకళా సంస్కృతి పరివ్యాప్తి

భారతదేశంలో అతి ప్రాచీన కాలం నుండి హిందూ సంస్కృతికి భిన్నమైన ప్రజా కళలు ప్రసిద్ధమైనవి. సంస్కృతం హిందూ సంస్కృతి ప్రచారానికి పునాది. సంస్కృతేతరమైన భాషలు, సాహిత్యం, కళలు ప్రాచీనమైనవి, చారిత్రికమైనవి, ప్రసిద్ధమైనవి. ప్రజల నుండి ఉద్భవించినవి. ఈ కళలను ప్రచారం చేయటం ద్వారా మనం ప్రజా సంస్కృతిని ముందుకు తీసుకు పోగలుగుతాం. పాలకవర్గ సంస్కృతిని రూపు మాపగలుగుతాం. హిందూ సంస్కృతి అనేక రూపాల్లో ప్రజల మూఢ విశ్వాసాలను, బలహీనతలను సాధనం చేసుకొని ముందుకు సాగుతున్నాయి. ఈ మూఢ భావజాలాన్ని నిర్మూలించే క్రమములో ప్రజా సాహిత్యం, కళలు, శిల్పం. చిత్ర లేఖనం అన్ని అభివృద్ధి చెందాలి, అందులో—

1. సాహిత్యం ; మన దేశంలో అణగ ద్రొక్కబడ్డ జాతుల భాషల, సాహిత్యాలను వెలికి తీయాలి. ప్రజల జీవన సంస్కృతులు మమేకమైన జీవన సాహిత్యాన్ని పరిశీలించి క్రోడీకరించాలి. వాటికి చారిత్రక నేపధ్యాన్ని కూడా రూపొందించాలి. ప్రజల పనిపాటల్లో ప్రవహిస్తున్న పలుకుని, ఉనికిని మనం సంగ్రంథించాలి. వారి శ్రమ సంస్కృతిని, పోరాట దృక్పధాన్ని పెంచే సాహిత్యరూపాలు సృష్టించి ప్రచారం చేయాలి. కథ కథానిక, నవల, గేయం, పాట అన్ని సాహితీరూపాలు దళిత రచయితల సంఘాలు, దళిత కళామండలుల ద్వారా మనం సృజనాత్మకంగా రూపొందించాలి. ప్రసిద్ధమైన రాగ సంపద కలిగి అపార సాహితీ సంపద గలిగిన జాలరులు, గొల్ల సుద్దులుగా పేరు పొందిన గొల్లల (యాదవులు, కురమలు) సాహితీ వెలుగులు, సామెతకు పేరెన్నికగన్న రజకుల సాహితీ సంపద, సంగీతంలో సామ్రాట్టులు నాయీబ్రాహ్మణులు, ఆసుకవితా దురంధరులైన భట్రాజుల భాషాపటిమ తెలుగు సాహిత్యంలో ఎన్నో పద సంపదలు కలిగిన గీత కార్మికులు, నేత కార్మికులు ఇంకెందరో వెనుకబడిన బడుగు వర్గాల సాహితీ సంపదను సమకూర్చవలసి వుంది. సంస్కృత సంస్కృతీ పునాదులు కదిలి పోవాలంటే ఈ మూల్యమైన కృషి జరగాలి.

కళారూపాలు :- హిందూ సంస్కృతికి ప్రచార సాధనాలుగా వున్న హరికథలు, పురాణ పఠనాలను ప్రోత్సహించకుండా బుర్రకథలు, జక్కుల కథలు, జముకుల కథలు మొదలగు అనేక కళారూపాలను, ప్రజా సాహిత్యాన్ని ముందుకు తీసుకువెళ్ళే విధంగా మనం నూత్న పోకడలతో ప్రవేశ పెట్టాలి. ప్రజా జీవన



గాథల్లో నుండి నాయకులను సృష్టించి వారి వీరోచిత గాథలను ప్రచారం చేయాలి. ప్రాచీన దళిత జాతుల గుంపుపాటల సంస్కృతిని బలంగా ముందుకు తీసుకురావాలి. బలమైన సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమం నడవాలి.

శిల్పం, చిత్రలేఖనం ;- భారతదేశంలో హిందూశిల్పం స్త్రీని అంగాంగం వర్ణించింది. స్త్రీ వ్యక్తిత్వాన్ని బాహ్యరూప చిత్రణలో న్యూనతపరచింది. బౌద్ధ శిల్పం ఆదర్శంగా మనం అంబేడ్కర్, ఫూలే, పెరియార్ వంటి సామాజిక విప్లవమూర్తుల విగ్రహాలు, దీనార్తులైన పేదల విగ్రహాలు, అమరవీరుల విగ్రహాలు, మృతవీరుల స్థూపాలతో గ్రామ సంస్కృతిని పునరుద్ధరించాలి. చిత్రలేఖనంలో కూడా ప్రపంచ దేశాలలో వస్తున్న మార్పుల ననుసరించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే చిత్రలేఖనం తీసుకురావాలి.

జెండా :- సామాజిక విప్లవానికి గుర్తుగా నీలిలాల్ జెండాలు ఇంటింటికి ఎగురవేయాలి. నూత్న సంస్కృతికి సంకేతంగా జెండాలను మనం గ్రామాల్లో విరివిగా యెగురవేయాలి.

## 5వ సూత్రం : విద్యావ్యాప్తి

భారత ఉపఖండంలో విద్య అగ్రకులాల చేతుల్లో ఉంది. ప్రధానంగా బ్రాహ్మణ వర్గాల చేతుల్లో ఉంది. హిందూమత, వర్ణ వ్యవస్థలను ఈవిద్య పేరుతో నూరిపోస్తున్నారు. చిన్న పిల్లలదగ్గరనుండి ఈహిందూ సామ్రాజ్యవాదులు తమరాజ్యాధికారానికిఅనుకూలమైన బానిస భావాలను ప్రతి విద్యార్థి మెదడుల్లో యెక్కిస్తూ

న్నారు. ఈ దశలో మనం శాస్త్రీయ విద్యాశాలలు నిర్మించాలి. శాస్త్రీయ విద్యను ముందుకు తీసుకువెళ్ళాలి. బడుగు వర్గాల్లోని నిరక్షరాస్యతను తొలగించాలి. దళితుల చరిత్రను, సంస్కృతిని అవగాహన చేసుకొని ముందుకు తీసుకువెళ్ళాలి. సమసమాజ స్థాపనకు కృషి చేయాలి.

## నిర్మాణ సూత్రాలు

1) ప్రతి గ్రామానికి మనం విద్యాలయాలు తెరవాలి. అంబేడ్కర్, పెరియార్, మహాత్మపూలే పేరులతో ఈ విద్యాలయాలు నడపాలి.

2) వాటికి మనం నూత్నమైన పాఠ్య గ్రంథాలను రూపొందించుకోవాలి.

3) పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, టెక్నికల్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు మనం నడపాలి.

4) ఎడ్యుకేషనల్ సొసైటీలు రూపొందించుకోవాలి.

5) దళిత యూనివర్శిటీలు రూపొందించుకోవాలి.

6) అంబేడ్కర్ రిసెర్చి సెంటర్లు, దళితుల చరిత్ర సంస్కృతికి సంబంధించిన రిసెర్చి సెంటర్లను మనం రూపొందించుకోవాలి.

7) దళిత, వెనుకబడిన వర్గాల విద్యాశాతం మరీ తక్కువగా వుంది. కాబట్టి స్త్రీలలో మనం విద్యను అభివృద్ధి చేయాలి. ప్రతి సంస్థలోను స్త్రీలకు 50 శాతం ప్రత్యేక అవకాశాలు కల్పించాలి.

8) ప్రత్యేకంగా కూడా స్త్రీలకు విద్యాసంస్థలను నిర్మించాలి.



9) క్రమశిక్షణ, వ్యాయామం, సిద్ధాంతావగాహన, చారిత్రిక స్పృహ, శాస్త్రీయదృష్టి, ఉద్యమ స్ఫూర్తితో ఈ విద్యాలయాల్లో విద్యార్థులను తయారు చేయాలి.

10) శిల్పం, చిత్రలేఖనం, సంగీతం, జానపదకళలకు ప్రత్యేక శిక్షణలను ఏర్పాటు చేయాలి. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ సంఘాలు వాటి పరిధుల్లో ఈ సంస్థలను నిర్మించి అభివృద్ధి చేయాలి.

## 6వ సూత్రం : స్త్రీలలో ప్రత్యామ్నాయ సంస్కృతి

ఆర్యులు భారతదేశానికి రాకముందు యిక్కడ మాతృస్వామ్య సంస్కృతే అమలులో వుంది. హిందూ రాజ్యాలు యేర్పడడం, ఇంకా అనేక చారిత్రిక పరిస్థితుల, పరిణామాల తరువాత పితృస్వామిక వ్యవస్థ బలపడింది. భారతదేశంలోని అన్ని కులాల స్త్రీలు అణగద్రొక్కబడ్డారు. పాశవికమైన కట్టుబడులతో స్త్రీలను బానిసలుగా చేశారు. ఇప్పుడు దళిత వెనుకబడిన మైనారిటీ వర్గ స్త్రీలకు విద్యలేదు. ఉపాధిలేదు. వారిలో సహజంగా నిక్షిప్తమైయున్న కళలు, ప్రతిభలు అణగారి పోతున్నాయి. వారిలో ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవం పెంచి, హిందూ సాంప్రదాయక వాదులు వారిపై రుద్దిన బానిస భావజాలాన్ని, మూఢ విశ్వాసాలను హిందూమత విశ్వాసాలను మొత్తంగా నిర్మూలించి శాస్త్రీయమైన, స్వేచ్ఛాపూర్వకమైన జీవన సంస్కృతిని రూపొందించాలి. అందుకు వారిని ఉద్యమాలలోకి బలంగా తీసుకురావాలి. ప్రత్యామ్నాయ సూత్రాలను అనువర్తింప జేయాలి.

## నిర్మాణ సూత్రాలు

1. గ్రామాల్లో నిర్మించిన విద్యాలయాల్లో బాలికలను చేర్పించడమే గాక ప్రత్యేక బాలికా శిక్షణా కేంద్రాలను కూడా నిర్మించాలి.

2. అక్షరాస్యతా ఉద్యమాన్ని నిర్మాణాత్మకంగా చేపట్టి స్త్రీలలో ఆత్మగౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని ప్రదీప్తం చేయాలి.

3. హిందూ సంస్కృతి స్త్రీలను ఎలా అణగ ద్రొక్కిందో, స్త్రీలకు తెలియజేసి పితృస్వామిక ఆధిపత్యాన్ని యెదిరించి స్త్రీ సమత్వం కోసం వారిని సన్నద్ధం చేయాలి.

4. స్త్రీ అబలకాదని నిరూపించే శిక్షణా శిబిరాలను నిర్వహించి స్త్రీల "కరాటే" వ్యాయామ కళాశాలల ద్వారా వారిలో శారీరక దారుఢ్యాన్ని నెలకొల్పాలి. అక్రమ దౌర్జన్యం వలన దెబ్బ తప్పుకోవడం, అవసరాన్ని బట్టి తిప్పి కొట్టడం నేర్పాలి.

5. రాజకీయ, ఆర్థిక, సాంఘిక సాంస్కృతిక రంగాలన్నింటిలో స్త్రీలు పురుషులతోపాటు సమాన స్థాయిలో ఉండడానికి స్త్రీ శ్రామిక విద్యా కేంద్రాలు నిర్మించి వారి ప్రతిభా వ్యుత్పత్తులను అభివృద్ధి చేసికొని ఆర్థికంగా, మానసికంగా వారు నిలబడడానికి బలమైన యూనివర్శిటీలు నిర్మించాలి.

6. స్త్రీలలో మనో విజ్ఞానం అభివృద్ధి కావడం కోసం కృషి చేయాలి. సైన్సు, టెక్నాలజీ, సాంకేతిక, వైద్య రంగాలలో స్త్రీలకు ప్రత్యేక శిక్షణా శిబిరాలను రూపొందించాలి.

7. దళిత స్త్రీలకు ప్రత్యేక పత్రికను నడిపించాలి. పాత్రికేయ రంగంలో స్త్రీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి,



8. రాజకీయ పార్టీని రూపొందించుకున్నప్పుడు స్త్రీలకు 50 శాతం సీట్లు కేటాయించి వారికి రాజకీయాధి కారంలో సమ భాగాన్ని కల్పించాలి.

### 7వ సూత్రం : ఆర్థిక పునర్నిర్మాణం

భారతదేశం ఆర్థికంగా సామ్రాజ్యవాదుల చేతుల్లోను, వారి నిర్మాణంలో వున్న ప్రపంచ బ్యాంకు అధీనంలోను అంతర్జాతీయ ద్రవ్యనిధి (I.M.F.) హస్తాల్లోను, బడా పెట్టుబడి దారులు, గుత్త పారిశ్రామిక వేత్తల గుప్పెట్లోను అగ్రకుల భూస్వాముల దోపిడిలోను కొనసాగుతూ ఉంది. ఈ దేశంలో వందకి యనభై ఐదు మంది పేదలున్నారు. ఈ యనభై ఐదు మంది పేదలు నిర్దాక్షిణ్యంగా పైన పేర్కొన్న దోపిడీ వర్గాల చేత అణగ ద్రొక్కబడి జీవన సంక్షోభంలో కూరుకుపోయి ఉన్నారు. భారత ప్రభుత్వాలు వేలాది కోట్లు ప్రపంచ బ్యాంకుల దగ్గర అప్పులు తెస్తూ భారతదేశ ప్రజలనుపూర్తిగా బానిసత్వంలోకి ఈడ్చుతున్నాయి. రూపాయి విలువ నానాటికి పడిపోతున్నది. ధరలు నానాటికీ పెరుగుతూ ప్రజల జీవనం సంక్షోభంలో కూరుకుపోతున్నది. దళిత వెనుకబడిన తరగతుల, మైనారిటీ వర్గాల ప్రజలు అగ్రకులాల్లోని పేదలు నానాటికీ నిరుద్యోగంతో, కూలి దొరకక, వచ్చింది చాలక అర్థాకలితో రోజు రోజుకూ అనారోగ్యంతో, దారిద్ర్యంతో, చాలీ చాలని ఇండ్లలో జీవిస్తున్నారు. పిల్లలకు విద్య చెప్పించలేక గుడ్డలు ఇవ్వలేక పోతున్నారు. ఎందరో పిల్లలు పసితనంలో వెట్టిచాకిరిలోకి నెట్టబడుతున్నారు. వీధుల్లో, పేవ్‌మెంట్ల మీద, బ్రిడ్జిల క్రింద, మురుగు కాల్వల ప్రక్కన, మురికి వాడల్లో

ఆర్థిక దారిద్ర్యంలో మగ్గిపోతున్నారు. స్వంత గ్రామాల్లో కూలి దొరక్క వలసలు పోతూ జీవన్మరణ సంక్షోభంలో నలిగి పోతున్నారు. ఈ పరిస్థితులలో దళిత ఉద్యమం ఇప్పటి ఆర్థిక వ్యవస్థకు ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోవలసిన అవసరం ఉంది.

## ఆర్థిక పునర్నిర్మాణ సూత్రాలు

1. భూమిని, పరిశ్రమను, సంపదను జాతీయం చేసేవరకు పోరాటం కొనసాగించాలి.

2. భారతదేశం మీద అంతర్జాతీయ ద్రవ్యనిధి (I. M. F.) ప్రపంచ బ్యాంకు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడడం.

3. గ్రామాల్లో దళిత, వెనుకబడిన, మైనారిటీ వర్గాలతో భూమి పోరాటాన్ని కొనసాగించటం.

4. మిగులు భూములు, బంజరు భూములు, దేవాదాయ ధర్మాదాయ భూములు సాధించే క్రమంలో భూమిమీద కొద్ది మంది పెత్తనం రద్దయ్యే వరకు పోరాటం చేయాలి.

5. కార్మికులను సంఘటిత పరచి, ఇప్పటికే సంఘటితమై ఉన్న కార్మిక సంఘాలతో సంబంధాలు పెట్టుకొని కార్మికుల విముక్తికై పోరాడాలి.

6. అసంఘటిత కార్మికులుగా చెప్పబడుతున్న వివిధ రంగాలకు సంబంధించిన కార్మికులందరినీ సంఘటిత పరచి వారి విముక్తికై పోరాడాలి.

7. వివిధ పారిశ్రామికరంగాలకు సంబంధించి శిక్షణ శిబిరాలు నిర్వహించి ఈవర్గాల ప్రజలను పారిశ్రామికరించటం అవసరం.



8. గిరిజనుల భూములు, ప్రకృతి సంపద వారి స్వంతము అయ్యేటట్లు పోరాట కార్యక్రమాన్ని అమలు జరపాలి. ఇప్పటికి జరుగుతున్న గిరిజన పోరాటాలను అధ్యయనం చేసి వారి విముక్తికి పోరాట రంగాన్ని శక్తివంతంగా ముందుకు తీసుకు పోవాలి.

9. వెనుకబడిన వర్గాల వారి వివిధ వృత్తులు శిథిల మవుతున్న ఈ దశలో పారిశ్రామిక వాడలు నిర్మించి వారి జీవన వ్యవస్థను అభివృద్ధి చేయాలి.

## 8వ సూత్రం : రాజకీయ పునర్నిర్మాణం

దళితుల రాజ్యాధికారాన్ని రూపొందించుకోవడం ద్వారానే ప్రత్యామ్నాయ సంస్కృతిని రూపొందించుకోవడం సాధ్యమవుతుంది. అయితే అది రాజ్యాధికారం వచ్చిన తర్వాత కూడా ఎంతో కాలం సాగవలసిన కార్యక్రమం.

ఒక వ్యవస్థ పునర్నిర్మాణానికి రాజకీయ అధికారమే పునాది తమకు కావలసిన సాంఘిక ఆర్థిక ఆధిపత్యాలన్నిటిని పొందటం కోసమే అగ్రకుల పెట్టుబడిదారీ వర్గాలు భారత స్వాతంత్ర్యోద్యమంలో తమ శక్తియుక్తులను వినియోగించారు. ఫలితంగా వాళ్ళు రాజ్యాన్ని నిర్మించుకున్నారు. ఆ రాజకీయాధికారాన్ని స్థిరపరచుకొనే క్రమంలోనే భూస్వామ్య అగ్రకుల పెట్టుబడిదారీ వర్గం తమ ఆలోచనా విధానాన్ని, ఆచరణ విధానాన్ని రూపొందించుకొన్నారు.

వారి రాజ్యాధికారం మత పరంగా హిందూ రాజ్యం ఆర్థిక పరంగా సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ రాజ్యం. సమాజ పరంగా అగ్రకుల రాజ్యం. సంస్కృతి పరంగా వారిది హిందూ పునరుద్ధ

రణ వాదం. పార్టీ ఏదైనప్పటికీ పై నాలుగు విషయాల్లో అగ్రికులా
లందరికీ అంతస్సంబంధాలున్నాయి.వాళ్ళలో ఉన్నది.మితవాదానికి,
అతివాదానికి కొద్దిపాటి ఘర్షణే తప్ప ప్రాయికంగా వారంతా ఒకే
ఆలోచనా విధానానికి సంబంధించినవారే మొత్తం జనాభాలో మైనా
రిటీ అయిన అగ్రకులాల మెజారిటీగా ఉన్న దళిత వెనుకబడిన,
మైనారిటీ వర్గాలపైన పెత్తనం చేయడం కోసం వారంతా ఒకే విధ
మైన అప్రజాస్వామిక, లౌకికేతర పద్ధతులను అనుసరిస్తూ రాజ్యాధి
కారానికి వస్తున్నారు. రాజ్యాధికారం కోసం వాళ్ళు ప్రజలను చీలు
స్తున్నారు. మారణాయుధాలతో దాడులు చేస్తున్నారు. పోలింగు
బూతులను కైవసం చేసుకొనుచున్నారు. ఓట్లు పెట్టెలను యెత్తుకు
పోతున్నారు. ధనవంతుల దగ్గర కోట్లకొలది డబ్బు వసూలు చేసి
బలహీనులైన ప్రజల దగ్గర ఓట్లు కొనడమే గాక మాఫియా పద్ధతు
లతో రాజకీయాలు నడుపుతున్నారు.

ఈ అగ్రకుల రాజకీయాధికారానికి వ్యతిరేకంగా దళిత, వెను
కబడిన, మైనారిటీ వర్గాలు అనేక ఎదురు మదురు రాజకీయ పోరా
టాలు నడుపుతున్నారు. ఆ పోరాటాలను బల ప్రయోగం ద్వారా
అగ్రికులాల వాళ్ళు అణచి వేస్తున్నారు. మెజారిటీ ప్రజలను సమీకృ
తులను చేయడంద్వారా విద్యావంతులను చేయడం ద్వారా దళిత,
వెనుకబడన, మైనారిటీ వర్గాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించు
కోవాలి. అదే అంబేడ్కర్ ఆలోచనా విధానం.

## రాజకీయ పునర్నిర్మాణ సూత్రాలు

1. దళిత వెనుకబడిన మైనారిటీ వర్గాలు ప్రాచీన భారత
ఆదిమ జాతులని అవి ఆయా చారిత్రిక కాలల్లో దళిత వెనుకబడిన



మైనారిటీ వర్గాలుగా రూపొందాయని, షుమారు 5000 సంవత్స
రాలు వివిధ పాలక వర్గాల చేత పాలింపబడిన మనం రాజ్యాధికారం
కోసం ఐక్యం అవ్వ వలసిన చారిత్రిక అవసరం ముందు కొచ్చిం
దని ఆ వర్గాల వారికి తెలియ చెప్పాలి.

2. హిందూ అగ్రికుల పార్టీల్లో వివిధ శ్రేణుల్లలో ఉన్న
దళిత వెనుకబడిన మైనారిటీ వర్గాల ప్రజలను కూడగట్టాలి.

3. అగ్రికుల పాలక వర్గాలకు అధికార యంత్రాంగంగా
ఉపయోగపడుతున్న దళిత వెనుకబడిన మైనారిటీ వర్గాలను సమై
క్యం చేయాలి.

4. దళిత వెనుకబడిన మైనారిటీ వర్గాల ఐక్యతకు అడ్డు
వస్తున్న సామాజిక, రాజకీయ అంతరాలను తొలగించాలి.

5. కేంద్రి పారిశ్రామిక గుత్తాధిపత్యాన్ని, దాని రాజకీయ
నిర్మాణాన్ని వివిధ అణగ ద్రొక్కబడిన కులాల, జాతుల సమైక్యత
ద్వారా రద్దు చేయాలి.

6. అణగ ద్రొక్కబడిన వర్గాల వారంతా ఒకే పార్టీ, ఒకే
జెండా, ఒకే సిద్ధాంతంతో నడిచేలాగున గ్రామం దగ్గర నుండి
రాష్ట్రం వరకు రాజకీయ నిర్మాణాన్ని రూపొందించాలి.

7. వివిధ జాతుల, కులాల పేరుతో యేర్పడిన పార్టీలు,
సంఘాలు ఒకే రాజకీయ సమాఖ్య క్రిందకు వచ్చి అగ్రికుల రాజ్యా
ధికారాన్ని ఎదిరించాలి.

8. హిందూ రాజ్యాన్ని కూల్చి దళిత రాజ్యాన్ని నిర్మించే క్రమంలో బడుగు వర్గాలకు చెందిన స్త్రీలు, యువకులు, విద్యార్థులు, మేధావులు, చిన్న వ్యాపారులు, కార్మికులు, సామాన్య ప్రజలు ఐక్యతగా పోరాటం సాగించాలి.

9. రాజకీయ పోరాటం, "దళిత రాజ్య నిర్మాణం" అనే నినాదంతో బులుగు రంగు మధ్యలో యెర్రని నక్షత్రం వున్న జెండాతో సాగాలి.

10. దళితుల రాజ్యాధికారమే అంతిమ ధ్యేయంగా ఉద్యమం సాగాలి.



## మూడవ ముద్రణకు ఒకమాట

హిందూ సంస్కృతికి ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించిన ఈ దళిత సంస్కృతి–కార్యక్రమం, దళిత ఉద్యమ కార్యకర్తలపై ఎంతో ప్రభావాన్ని చూపుతోంది. వివిధ ప్రజా ఉద్యమాలు ఈ కార్యక్రమ ముసాయిదాను ఎంతో ఆసక్తిగా అధ్యయనం చేస్తున్నాయి, చర్చిస్తున్నాయి, సూచనలు ఇస్తున్నాయి. మొదట కార్యక్రమం కాపీలు మూడు నెలల్లోనే చెల్లుబడి అయ్యాయి. రెండవ ముద్రణ కూడ త్వరగా అయిపోయినవి. మూడవ ముద్రణ తీసుకురావడం ఆలస్యం అయినది. భారత దేశంలో హిందూ సంస్కృతిని కూల్చకుండ సమ సమాజ నిర్మాణం సాధ్యం కాదనేది నానాటికీ రుజువవుతున్న సత్యం అదే క్రమంలో ప్రత్యామ్నాయ సంస్కృతిని రూపొందించు కోవలసిన చారిత్రక అవసరాన్ని దళితబలహీన మైనారిటీ వర్గాలు, స్త్రీలు గుర్తిస్తున్నారు.

ఈ దళిత సంస్కృతి కార్యక్రమం వచ్చిన తరువాత ఉద్యమంలో ఆచరణాత్మక కార్యక్రమం బాగా అమలులోకి వస్తుంది. కార్యకర్తలు ఆచరణలో ఆయా అంశాలను నిగ్గుతేల్చడానికి పెద్ద ప్రయత్నం చేస్తున్నారు.

మీ ఆదరణకు కృతజ్ఞతలతో

.కత్తి పద్మారావు

లుంబినీవనం
పొన్నూరు
17-10-1996

## ఈ రచయిత ఇతర గ్రంథాలు

| | | రూ. |
|---|---|---|
| 1. కులం పునాదులు | (1981) | 20-00 |
| 2. జనగీతం | (1979) | 10-0 |
| 3. హేతువాద సత్యాలు | (1980) | 2-00 |
| 4. సాంఘిక విప్లవ రచయితలు | (1983) | 30-00 |
| 5. కుల సంఘర్షణలు | (1983) | 5-00 |
| 6. Women and Caste In India | (1983) | 5- 00 |
| 7. జైలు గంటలు | (1986) | 10-00 |
| 8. దేశంద్రి | (1987) | 15-00 |
| 9. సాంఘిక విప్లవ మూర్తి డా॥బి.ఆర్. అంబేడ్కర్ | (1990) | 20-00 |
| 10. రిజర్వేషన్లు - హిందూమతోన్మాదం | (1991) | 8-00 |
| 11. Social and Philosophical Movements In India | (1991) | 5-00 |
| 12. Dalit women | (1991) | 5-00 |
| 13. దళితుల చరిత్ర | (1991) | 10-00 |
| 14. చార్వాక దర్శనం | (1991) | 25-00 |
| 15. విముక్తిగీతం | (1987) | 5-00 |
| 16. రక్తక్షేత్రం | (1992) | 5-00 |
| 17. భారతీయ సంస్కృతిలో స్త్రీ | (1993) | 60-00 |
| 18. కులం-ప్రత్యామ్నాయ సంస్కృతి | (1993) | 20-00 |
| 19. దళిత సాహిత్యవాదం-జాషువా | (1994) | 15-00 |
| 20. Dr.B.R. Ambedkar the Visionary | (1995) | 5-00 |
| 21. Caste and alternetive Culture | (1995) | 100-00 |
| 22. ప్రత్యామ్నాయసంస్కృతిలోపెరియార్ మేళా | (1995) | 8-00 |
| 23. జాషువా సామాజిక తత్వం | | 3-00 |
| 24. నల్ల కలువ | | 20-00 |